**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 10.11.2020.**

ప్రచురణార్థం/ప్రసారార్థం :

**అమరావతి పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి.**

రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాలలో 450 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. వీరికి గత ఏడున్నర నెలలనుండి కాంట్రాక్టర్లు, సిఆర్‌డిఎ వేతనాలను చెల్లించడం లేదు. లాక్‌డౌన్ సమయంలో ఈ కార్మికులు ప్రాణాలకు సైతం తెగించి పని చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 18 వేల రూపాయలకు తగ్గకుండా వేతనాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినా వీరికి 8 వేల రూపాయలు కూడా అందడం లేదు. గతంలో ఆందోళన చేసిన సందర్భంలో వారం రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ నెల రోజులు గడిచినా ఇంతవరకూ చెల్లించలేదు. కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తుంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మె బాట పట్టారు. వారం రోజులుగా సమ్మె జరుగుతుంది. పారిశుద్ధ్య కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా చెప్పిన ప్రభుత్వం వారి జీతాలను చెల్లించకపోగా, అడిగినందుకు అరెస్టులు చేయించడం అన్యాయం. కనుక ప్రభుత్వం వారి సమస్యలను పరిశీలించి వేతనాల చెల్లింపుకు తక్షణమే సంపూర్తిగా నిధులు విడుదల చేయాలి. కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది

విప్లవాభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి